

ఆదిలాబాద్ పట్టణంలోని డైట్ కళాశాల మైదానంలో ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు, నమస్కరిస్తున్న ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న



ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం ఇచ్చోడలో ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు, నమస్కరిస్తున్న బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌కుమార్



# ఆదిలాబాద్ గులాబీవనం
# బోథ్ బ్రహ్మరథం



ఔర్ ఏక్ దక్కా: ఇచ్చోడలో సభా వేదికపై నినదిస్తున్న సీఎం కేసీఆర్, బోథ్ నియోజకవర్గ అభ్యర్థి అనిల్ జాదవ్, చిత్రంలో రామన్న

## ప్రజా ఆశీర్వాద సభలు బంపర్ హిట్

- వేలాదిగా తరలివచ్చిన శ్రేణులు, ప్రజలు
- కిక్కిరిసిన సభా ప్రాంగణాలు
- సీఎం ప్రసంగానికి జేజేలు
- ఆటాపాటలతో హోరెత్తించిన కళాకారులు
- బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుపై ధీమా

**ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతో** పాటు బోథ్ నియోజకవర్గ పరిధిలోని ఇచ్చోడలో గురువారం నిర్వహించిన సీఎం ప్రజా ఆశీర్వాద సభలు సూపర్ సక్సెస్ అయ్యాయి. ఆయా నియోజకవర్గాల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు వేలాదిగా తరలిరాగా.. జన ప్రభంజనాన్ని తలపించింది. ఫ్లెక్సీలు.. జెండాలతో ప్రధాన వీధులన్నీ గులాబీమయమయ్యాయి. సీఎం కేసీఆర్ హెలీకాప్టర్‌ను చూడగానే జనం చేతులు ఊపుతూ స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి వేదికలపైకి చేరుకోగానే.. నినాదాలతో హోరెత్తించారు. సభా ప్రాంగణాలు నిండిపోగా గోడలపై కూర్చొని, రోడ్లపై నిల్చొని సీఎం ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. సీఎం కేసీఆర్ ప్రతిపక్షాల తీరును ఎండగడుతున్నప్పుడు జనం నుంచి విశేష స్పందన వచ్చింది. ఉర్దూలో మాట్లాడుతున్నప్పుడు ముస్లింలు కేరింతలు కొడుతూ బీఆర్ఎస్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. రైతుబంధు, ఉచిత కరెంట్ కావాల్నా...వద్దా... అన్నప్పుడు.. కావాలంటూ అందరూ చేతులెత్తారు. పదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన ప్రగతిని వివరిస్తున్నప్పుడు జనం చప్పట్లతో మారుమోగించారు. జోగు రామన్న, అనిల్ జాదవ్‌ను గెలిపించాలి అనగానే.. ఈలలు వేశారు. గాయని మధుప్రియ ఆధ్వర్యంలో తెలంగాణ కళాకారులు ఆటా.. పాటలతో హోరెత్తించారు. గులాబీల జెండలే...రామక్క అంటూ మధుప్రియ పాడిన పాటకు స్టేజీపై ఉన్న నాయకులు సైతం గులాబీ కండువాలు ఊపుతూ నృత్యం చేశారు. జన ప్రభంజనాన్ని చూసి బీఆర్ఎస్ అభ్యర్థులు జోగురామన్న, అనిల్‌జాదవ్ గెలుపు ఖాయమనే అభిప్రాయం వ్యక్తమైంది.

- ఆదిలాబాద్ (నమస్తే తెలంగాణ)/బోథ్, నవంబర్ 16



గులాబీ జెండలే రామన్న..: వేదికపై నృత్యం చేస్తున్న ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్దన్, నేతలు



మా కెమెరాలు రెడీ : ఇచ్చోడ సభా ప్రాంగణానికి సీఎం కేసీఆర్ హెలీకాప్టర్‌లో వస్తుండగా, చిత్రీకరిస్తున్న స్థానికులు



కదిలింది గులాబీ దండు: సీఎం కేసీఆర్ సభకు తరలివస్తూ నృత్యాలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



మేమూ కేసీఆర్ వెంటే: ఇచ్చోడలో నిర్వహించిన సభకు హాజరైన మహిళలు





వెల్కం సార్: ఇచ్చోడ సభా ప్రాంగణం వద్ద సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న అభ్యర్థి అనిల్ జాదవ్, మాజీ ఎంపీ నగేశ్, ఎంపీపీ శ్రీనివాస్




బీఆర్ఎస్ ఫోర్స్: ఇచ్చోడలో సభా వేదికపై సీఎం కేసీఆర్, రాష్ట్ర, జిల్లా, నియోజవకర్గ ముఖ్య నేతలు




ఆదిలాబాద్ ప్రజా ఆశీర్వాద సభా వేదికపై మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, చిత్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న, ప్రజాప్రతినిధులు